
గంగాధర : తాడిజెర్రిలో బతుకమ్మలతో వస్తున్న వీడీసీ చైర్మన్ సురేందర్, గ్రామస్తులు


గంగాధర: కొడన్నపల్లిలో బతుకమ్మ ఆడుతున్న సర్పంచ్ జమున, మహిళలు


రామడుగు : గోపాల్‌రావుపేట బస్టాండ్ కూడలిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

# ఘనంగా సద్దుల బతుకమ్మ

- ఊరూరా వేడుకలు
- సంబురంగా ఆడిపాడిన ఆడబిడ్డలు


రామడుగు : గోపాల్‌రావుపేట పాతవాడలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


రామడుగు: బతుకమ్మ సంబురాల్లో వెలిచాల సర్పంచ్ వీర్ల సరోజన, మాజీ జడ్పీటీసీ వీర్ల కవిత, తదితరులు

గంగాధర, అక్టోబర్ 22: మండలంలోని 33 గ్రామాల్లో ఆదివారం సద్దుల బతుకమ్మ పండుగను ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. తీరొక్క పూలతో బతుకమ్మను అందంగా పేర్చారు. సాయంత్రం గ్రామ కూడల్లో మహిళలు బతుకమ్మలు పెట్టి పాటలు పాడుతూ ఆడారు. అనంతం స్థానికంగా ఉన్న చెరువులు, కుంటల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఒకరికొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. కాగా, బూరుగుపల్లిలో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. మండల ప్రజలు సద్దుల బతుకమ్మ, దసరా పండుగను సంతోషంగా జరుపుకోవాలని కోరారు. ఈ వేడుకల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

రామడుగు, అక్టోబర్ 22: జిల్లా కేంద్రంలోని నివాసంలో వెలిచాల సర్పంచ్ వీర్ల సరోజన, మాజీ జడ్పీటీసీ వీర్ల కవిత బతుకమ్మ ఆడారు. కొరటపల్లిలో ఎంపీపీ కలిగేటి కవిత వేడుకల్లో పాల్గొన్నారు. వెంకట్రావుపల్లిలో జడ్పీటీసీ మార్కొండ లక్ష్మి మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. వెలిచాల గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ వీర్ల సరోజన, మాజీ జడ్పీటీసీ వీర్ల కవిత స్థానిక మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. ఆయా గ్రామాల్లో మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు. అనంతరం శివారులోని చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు.

చొప్పదండి, అక్టోబర్ 22: మండలంలోని అన్ని గ్రామాల్లో మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చారు. సాయంత్రం గ్రామ కూడళ్లలో బతుకమ్మలను పెట్టి మహిళలు ఆడిపాడారు. చొప్పదండి పట్టణంలో మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు, గ్రామాల్లో జడ్పీటీసీ, ఎంపీపీ, మార్కెట్ కమిటీ చైర్మన్, సింగిల్ విండో చైర్మన్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు సంబురాల్లో పాల్గొన్నారు.

కొత్తపల్లి, అక్టోబర్ 22: పట్టణ ప్రజలు బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. కాగా, వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.


రామడుగు: కొరటపల్లిలో బతుకమ్మ ఆడుతున్న ఎంపీపీ కలిగేటి కవిత


రామడుగు: పందికుంటపల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


రామడుగు : వెదిరలో..


గంగాధర: బతుకమ్మతో జడ్పీటీసీ అనురాధ-నర్సయ్య


చొప్పదండి: బతుకమ్మతో మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజ


గంగాధర: మధురానగర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


గంగాధర: వెంకటాయపల్లిలో..


చొప్పదండి: పట్టణంలోని సంతోష్‌నగర్‌లో..


చొప్పదండి: పట్టణంలోని వైశ్యాభవన్‌లో..


చొప్పదండి: పట్టణంలోని విద్యానగర్‌లో..


రామడుగు: దేశరాజ్‌పల్లి లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


కొత్తపల్లి: బతుకమ్మతో మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు కుటుంబసభ్యులు


కొత్తపల్లిలో బతుకమ్మతో చిన్నారులు


రామడుగు: గోపాల్‌రావుపేట అంబేద్కర్ కూడలిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు